ఆలయాల అభివృద్ధికి చేయూతనందిస్తా..

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, నవంబర్ 22 : ఆలయాల అభివృద్ధికి తన వంతుగా తోడ్పాటునందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం హబ్సిగూడ డివిజన్ వెంకటేశ్వరెడ్డినగర్‌లో నల్ల పోచమ్మ ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవ పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షల మేరకు పనులు చేపడుతున్నామని చెప్పారు. ప్రజలు ఆలయాల అభివృద్ధిలో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో కలిసిరావాలని సూచించారు. అధ్యాత్మికతతో శాంతి, సామరస్యం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్‌రెడ్డి, గంధం నాగేశ్వర్‌రావు, గడ్డం సాయికిరణ్, డాక్టర్ చారి, సోమమిరెడ్డి, పవన్, శంకర్, చాంద్‌పాషా, దినేశ్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : ఎమ్మెల్యే

కాప్రా : నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎస్‌రావు నగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్లాపూర్ డివిజన్ సూర్యనగర్ కాలనీకి చెందిన వెల్పుకొండ లీలావతికి సీఎం ఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ. 36 వేల చెక్కును ఎమ్మెల్యే ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌ను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాన్నారు.

వెంకటేరెడ్డినగర్‌లో నల్ల పోచమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

పేదలకు మెరుగైన వైద్యం అందిస్తా..

● మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారుడికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 22: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందజేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సీఎంఆర్‌ఎఫ్ నుంచి మల్కాజిగిరి డివిజన్ చెందిన శాలినికి రూ.13,500, శ్రీనివాస్‌కు రూ.8,500, జగదీశ్‌కు రూ.41వేలు మంజూరు కాగా ఆ చెక్కులను శుక్రవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మల్కాజిగిరి, అల్వాల్ ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి డివిజన్‌లోని బస్తీ దవాఖానాల్లో అన్ని చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. దుండిగల్‌లోని అరుంధతి దవాఖానలో ఉచితంగా గుండె, మోకాలు మార్పిడి అపరేషన్‌లు, చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, శ్రీనివాస్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఫార్మసీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 22: ఓయూ పరిధిలోని ఎంఫార్మసీ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ (పీసీఐ) (ఆల్ స్పెషలైజేషన్స్) రెండో సెమిస్టర్ మెయిన్, మొదటి, రెండు, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును ఈనెల 25 లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు.

ఎల్ ఎల్ ఎం పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 22: ఓయూ పరిధిలోని ఎల్ఎల్ఎం కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఎల్ఎం (సీబీసీఎస్), ఎల్ఎల్ఎం (నాన్ సీబీసీఎస్) పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు చెప్పారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో ఎన్ఆర్‌సీఎం విద్యార్థికి బంగారు పతకం

మేడ్చల్, నవంబర్ 22 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన కృత్రిమ మేధ ప్రథమ సంవత్సరం విద్యార్థి విశ్రుత రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించింది. నగరంలోని విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో ఇండియన్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 69 కేజీల విభాగంలో విశ్రుత పాల్గొని బంగారు పతకం సాధించింది. శుక్రవారం విశ్రుతను కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి, కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్‌రెడ్డి, డైరెక్టర్ మోహన్, ప్రిన్సిపాల్ లోకనాథం ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వామకూర మల్లారెడ్డి

శామీర్‌పేట, నవంబర్ 22 : ముఖ్యమంత్రి సహాయనిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి గ్రామానికి చెందిన మహంకాళి వైష్ణవికి సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.45 వేలు, జగ్గంగూడకు చెందిన రాయి బాలకృష్ణకు 45 వేలు, కొమ్ము రాజమ్మ 19 వేలు, సీహెచ్ మహేశ్వరికి రూ.25 వేల చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మూడుచింతలపల్లిలో నిర్వహించనున్న అయ్యప్ప 18వ మహాపడిపూజకు రావాలని పలువురు ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రికను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు జాము రవి, విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మురళిగౌడ్, చెక్కల నర్సింలు ముదిరాజ్, నర్సింహులు, తూము శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

● మహిళా కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు మస్తాన్‌బీ

జవహర్‌నగర్, నవంబర్ 22: కాంగ్రెస్ సర్కారు ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తుందని, ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని మహిళా కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు మస్తాన్‌బీ ధ్వజమెత్తారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌కు చెందిన భవన నిర్మాణ కార్మికుడు సోమయ్య ఇటీవల మృతిచెందాడు. కార్మిక మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంక్షేమ బోర్డు నుంచి మంజూరైన రూ. 1.30 లక్షల చెక్కును బాధిత కుటుంబసభ్యులకు శుక్రవారం ఆమె అందజేశారు. ఈ సందర్భంగా మస్తాన్‌బీ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త పింఛన్ల కోసం ప్రజలు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష వైఖరిని వీడి అర్హులకు పథకాలు అందజేయాలని కోరారు. కార్మికులు ప్రతి ఒక్కరూ కార్మిక సంక్షేమ బోర్డులో పేరును నమోదు చేసుకోవాలని, కార్డు పొందినవారు తప్పకుండా రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. కార్మిక సంఘాల సమాఖ్య ఇన్‌చార్జి ఎస్‌కే మీరా, లలిత తదిరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డీసీపీ పద్మజ

మేడ్చల్, నవంబర్ 22 : విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మల్కాజిగిరి డీసీపీ పద్మజ సూచించారు. పీర్జాదిగూడలో శుక్రవారం జ్ఞానజ్యోతి ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో మాదకద్రవ్యాల వినియోగం పెరిగిపోయిందన్నారు.విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడితే విలువైన జీవితం నాశనం అవుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులతో పాటు విద్యా సంస్థల నిర్వాహకుల విద్యార్థులపై ఓ కన్నేసి ఉంచాలన్నారు. మాదక ద్రవ్యాల నివారణకు పోలీస్‌శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. డ్రగ్స్‌తో పాటు సైబర్ నేరాలు పెరిగిపోయాయన్నారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని ఆమె విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ చక్రపాణి, నార్కోటిక్స్ ఏసీపీ రమేశ్, మహిళా భద్రతా ఏసీపీ కరుణాకర్,సీఐ గోవిందరెడ్డి, ట్రస్మా నాయకులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేసీఆర్ పార్కు వద్ద ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలి

మేడ్చల్, నవంబర్ 22 : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న ఆటో స్టాండ్‌ను కేసీఆర్ పార్కు వద్దకు మార్చాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ అనుబంధ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం మేడ్చల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. రోడ్డు వెడల్పులో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పార్కు వద్దకు మార్చుతున్నారని, అంబేద్కర్ విగ్రహం ఎక్కడ ఉంటే అక్కడ ఆటో స్టాండ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అధ్యక్షుడు విజయ్‌రావు, ప్రధాన కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

నేరేడ్‌మెట్, నవంబర్ 22 : వినాయకనగర్ డివిజన్ శ్రీ సాయినగర్‌లో కాప్రా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీదేవి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు క్యాన్సర్ స్క్రీనింగ్, నేత్ర, డెంటల్ పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. లయన్స్ డిస్ట్రిక్ట్ 320సి ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఇన్నారెడ్డి, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కృష్ణారెడ్డి, స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌పీఎస్ఎస్‌తో తెగుళ్ల నివారణ

ఎన్‌పీఎస్ఎస్ మొబైల్ అప్లికేషన్‌ను ప్రదర్శిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, సీవపీఎంసీ ప్రతినిధులు

మేడ్చల్, నవంబరు 22 : ఎన్‌పీఎస్ఎస్(నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టమ్)తో పంటలకు ఆశించిన తెగుళ్లను విజయవంతంగా అరికట్ట వచ్చని ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారులు సునీత, వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ ద్వారా జిల్లాలోని ప్రగతిశీల రైతులకు ఎన్‌పీఎస్ఎస్ మొబైల్ అప్లికేషన్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్‌పీఎస్ఎస్ మొబైల్ అప్లికేషన్ వినియోగంతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా తెగుళ్ల నివారణలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. జాప్యం లేకుండా పంటను ఆశించిన తెగుళ్లను సులభంగా గుర్తించి, తక్షణ నియంత్రణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇది పురుగుల మందుల ఖర్చు తగ్గిస్తుందని, తెగుళ్లను సకాలంలో నిర్ధారించడంతో పంట నష్ట నివారణను తగ్గించుకోవచ్చన్నారు. అనంతరం ఎన్‌పీఎస్ఎస్ మొబైల్ అప్లికేషన్స్ ఎలా పని చేస్తుందో? ప్రత్యక్షంగా వివరించడానికి క్షేత్ర పర్యటన నిర్వహించారు.

కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, ఏడీఏలు వెంకట్ రాంరెడ్డి, శిరీష, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారులు హోన్నప్ప గౌడ, బసవన్నెప్ప, ఏపీలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధికి నిరంతర కృషి : కార్పొరేటర్

బాలాజీ ఎన్‌క్లేవ్ కాలనీలో సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్, నవంబర్ 22 : డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని బాలాజీ ఎన్‌క్లేవ్ కాలనీలో శుక్రవారం కార్పొరేటర్ పర్యటించారు. హర్టికల్చర్, శానిటేషన్, విద్యుత్, ఇంజినీరింగ్, తదితర అధికారులతో కలిసి సమస్యలను పరిశీలించారు. స్థానిక పార్కుల్లో బెంచీలు, వాకింగ్ ట్రాక్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ వీధుల్లో వాటర్ లాగిన్ పాయింట్ల వద్ద రోడ్లు మరమ్మతులు చేయాలని, వీధి దీపాలకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏఈలు నరసింహారావు, వినీత్‌రావు, శానిటేషన్ సూపర్‌వైజర్ జగన్, ఎలక్ట్రికల్ బాలరాజు, కాలనీ అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, సలహదారులు, సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ సంఘాలు అభివృద్ధికి సహకరించాలి

కార్పొరేటర్ స్వర్ణరాజుకు వినతిపత్రం అందజేస్తున్న సాయిరాంనగర్ కాలనీ నూతన కమిటీ ప్రతినిధులు

కాప్రా, నవంబర్ 22: సంక్షేమసంఘాల ప్రతినిధులు తమ కాలనీల్లో నెలకొన్న సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తెచ్చి అభివృద్ధికి సహకరించాలని కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు అన్నారు. శుక్రవారం సాయిరాంనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడు కే.రాజు, సెక్రెటర్ తిరుమలేశ్‌గౌడ్ తోసహా కార్యవర్గ సభ్యులను కార్పొరేటర్ అభినందించి వారితో సమావేశమై కాలనీ సమస్యలపై చర్చించారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పవన్‌కుమార్, మల్లారెడ్డి, రిజ్వాన్ ఖాన్, జి.సత్యనారాయణ పాల్గొన్నారు.

'సర్వే నమోదును ఉపాధ్యాయులకు కేటాయించొద్దు'

కీసర, నవంబర్ 22: సర్వే వివరాలు ఆన్‌లైన్ నమోదు బాధ్యత ఉపాధ్యాయులకు కేటాయించొద్దని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్నలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు కీసరలో శుక్రవారం మాట్లాడుతూ నవంబర్ 6 నుంచి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆదేశానుసారం ఒక పూట ఇంటింటికీ తిరిగి సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొంటూ వివరాలు సేకరిస్తున్నారని, ఈ నెల 28వ తేదీ వరకు ఈ సర్వే నమోదు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. వాటి ఆన్లైన్ నమోదును ఇతరులకు అప్పగించి ఉపాధ్యాయులను పాఠశాలలకే పరిమితం చేసి విద్యా సంవత్సరాన్ని కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రమాణస్వీకారం

ప్రమాణస్వీకారం చేసిన సహస్రలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు

కాప్రా, నవంబర్ 22 : ఏఎస్‌రావు నగర్ డివిజన్ కమలానగర్ పరిధిలోని శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు 14 మంది కమిటీ సభ్యులు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. పెద్ది నాగరాజ్, భూపాల్‌రెడ్డి, లింగం,బి.నర్సింలు, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్‌కుమార్, భవానీ, ఎంసీ విష్ణు, శివకుమార్, ఉదయ్‌కుమార్‌రెడ్డి, అరుణ్‌కుమార్, ప్రకాశ్, వెంకట్‌రావు, పద్మావతి తదితరులు ప్రమాణస్వీకారాం చేసిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాస్‌రావు, ప్రసాద్, మాజీ కార్పొరేటర్‌లు ధన్‌పాల్‌రెడ్డి, పావనీ మణిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భార్యతో గొడవ పడిన భర్త అదృశ్యం

జవహర్‌నగర్, నవంబర్ 22: భార్యతో గొడవపడిన భర్త మనస్తాపంతో అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జమ్మిగడ్డలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మిగడ్డ భరత్‌నగర్‌కాలనీలో బచ్చల శంకర్(24) కారు డ్రైవర్‌గా పనిచేస్తూ భార్య, కుటుంబసభ్యులతో కలిసి అద్దె ఇంట్లో నివాసముంటున్నాడు. ఈనెల 21న భార్యతో శంకర్‌కు చిన్న గొడవ జరిగింది. మరుసటి రోజు శుక్రవారం బయటకు వెళ్తున్నానని భార్యకు చెప్పి కారులో వెళ్లి ఇంత వరకు తిరిగిరాలేదు. తన తమ్ముడైన సాయికి వీడియో కాల్ చేసి తన బాధను వ్యక్త పరిచి 'ఇకపై జీవించడం ఇష్టం లేదని' పేర్కొన్నాడు. ఆందోళన చెందిన కుటుంబసభ్యులు చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికినప్పటికీ సమాచారం లభించలేదు. దాందో వారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు వినతి

ఉప్పల్, నవంబర్ 22 : ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్‌ను శుక్రవారం దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బొజ్జ యాదగిరి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలోని పేదలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో డీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, గంగాధర్, సంపత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

శామీర్‌పేట, నవంబర్ 22 : రైతుల సంక్షేమమే లక్ష్యంగా జిల్లా రైతు సంఘం కృషి చేస్తుందని జిల్లా గౌరవాధ్యక్షుడు వంగ పెంటారెడ్డి అన్నారు. శుక్రవారం అలియాబాద్‌లోని రైతు వేదికలో జిల్లా రైతు సమన్వయ సభ జరిగింది. ఈ సందర్భంగా పెంటారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూసార పరీక్షలు, ఏ పొలంలో ఏ పంట వేసుకోవాలి, ఏ పంటలకు అధిక లాభాలు వస్తాయనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి జగన్నాథం, మండల రైతులు జగన్మోహన్‌రెడ్డి, గౌస్‌పాషా, నర్సింహారెడ్డి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అంకితభావంతో పనిచేయాలి

● రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ రాజేశ్
● చర్లపల్లి కేంద్ర కారాగారంలో సిబ్బంది, అధికారులకు దిశానిర్దేశం

సమావేశంలో మాట్లాడుతున్న జైళ్ల శాఖ ఐజీ రాజేశ్, చిత్రంలో డీఐజీ శ్రీనివాస్ తదితరులు

చర్లపల్లి, నవంబర్ 22 : జైలు సిబ్బంది, అధికారులు అంకిత భావంతో పనిచేసి జైళ్లశాఖకు గుర్తింపు తీసుకురావాలని రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ రాజేశ్ అన్నారు. చర్లపల్లి కేంద్ర కారాగారంలో శుక్రవారం జైలు సిబ్బంది, అధికారుల 2024 పునశ్చరణ(రిట్రీట్) రెండో రోజు కార్యక్రమాన్ని జైళ్ల శాఖ డీఐజీ డాక్టర్ శ్రీనివాస్ ప్రారంభించారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి జైళ్లశాఖ ఐజీ రాజేశ్‌లు హాజరై మాట్లాడారు. జైళ్లశాఖ సమకూరుస్తున్న వనరులను సిబ్బంది, అధికారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రముఖ సైకియాట్రిస్ట్, ఎర్రగడ్డ మెంటల్ కేర్ వైద్యశాల సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాయి రాల అనిత మాట్లాడుతూ.. సిబ్బంది పనితీరును మెరుగుపరుచుకోవడంతో పాటు ఖైదీల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. సిబ్బంది, ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆమె కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ వక్తనళిని, ఖైదీల వ్యవసాయక్షేత్రం సూపరింటెండెంట్ సమ్మయ్య, చర్లపల్లి కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ రామచంద్రం, డిప్యూటీ సూపరింటెండెంట్లు, జైలర్లు, డిప్యూటీ జైలర్లు, జైలు వార్డెన్లు, ఖైదీలు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

ఎస్ఈకి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, నవంబర్ 22 :డివిజన్‌లోని బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎల్బీనగర్ జోన్ ఎస్ఈ నిత్యానందంకు శుక్రవారం నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్‌నగర్-కార్తికేయనగర్ మధ్యలో పోచమ్మటెంపుల్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఏండ్లు గడుస్తున్నా పూర్తిచేయడంలేదన్నారు. మంజూరు చేసిన నిధులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని, పనులు పూర్తిచేయడానికి నిధులు మంజూరు చేసి, బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం చేయండి

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 22 : చెన్నాపురం నుంచి బీజేఆర్ నగర్ వరకు 60 ఫీట్ల రోడ్డు సరిపోతుందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రంగుల శంకర్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపాలిటీలో చేపడుతున్న రోడ్డు విస్తరణలో నష్టపోతున్న బాధితులతో శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ జవహర్ నగర్‌లో అంబెద్కర్ నగర్ నుంచి చెన్నాపురం వరకు, చెన్నాపురం నుంచి బాలాజీ నగర్ పైరింగ్ కట్ట వరకు చేసే 100 ఫీట్ల రోడ్డును స్వాగతిస్తున్నామని, ఈ క్రమంలో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న వారికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పార్థసారథి, ఉమర్, రమేష్, నరసింహ, భూమ పాల్, రూబిన్, రోడ్డు విస్తరణలో నష్టపోతున్న బాధితులు పాల్గొన్నారు.

గీతాంజలి కళాశాలలో ఎలక్ట్రిక్ బైక్స్ ప్రదర్శన

ఏడీఎంఎస్ ఎలక్ట్రికల్ బైక్స్‌ను పరిశీలిస్తున్న గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు

కీసర, నవంబర్ 22; గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలో ఏడీఎంఎస్ ఎలక్ట్రికల్ బైక్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఆల్ ఇండియా రోబోటికా-24 చాప్టర్ -2 లో భాగంగా ఎలక్ట్రికల్ వాహనాలపై గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో ఏడీఎంఎస్ బైక్స్ అండ్ శ్రీ గురు మోటర్స్ దమ్మాయిగూడ షోరూం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఎలక్ట్రికల్ బైక్స్ ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఇంజినీరింగ్ విద్యార్థులు అధిక సంఖ్యలో విచ్చేసి ఎలక్ట్రికల్ వాహనాల పనితీరును పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రికల్ బైక్స్ వాడితే కాలుష్యాన్ని నివారించడమే కాకుండా రోగాలు దరి చేరకుండా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. తక్కువ చార్జింగ్‌తో ఎక్కువ మైలేజీ వస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలు వాడితే రిజిస్ట్రేషన్ ఫీజు, రోడ్డు ట్యాక్స్ నుంచి 100 శాతం మినహాయింపు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఎంఎస్ సంస్థ నిర్వాహకులు నిరంజన్‌దాస్, చంద్ర మ